ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు



వివరాలు మెయిన్‌లో...

# గృహ సిలిండర్ల బ్లాక్ మార్కెట్ దందా

హోటళ్లకు. మున్ పకోడీ. మిర్చి బజ్జి స్టాళ్లకు రూ.3 వేలకు విక్రయం * వినియోగదారులకు తీవ్ర ఇబ్బందులు
* గ్యాస్ ఏజెన్సీల నిర్వాకమా..? డెలివరీ బాయ్స్ పాత్రపై అనుమానాలు



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి పట్టణంలో గృహ వినియోగానికి ఉద్దేశించిన ఎల్పీజీ సిలిండర్ల అక్రమ వినియోగం, బ్లాక్ మార్కెట్ విక్రయాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గృహ వినియోగదారులకు సరఫరా కావాల్సిన సిలిండర్లను కొందరు మధ్యవర్తులు హోటళ్లకు మళ్లిస్తూ ఒక్కో సిలిండర్‌ను రూ.3000 వరకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.దీంతో సాధారణ ప్రజలు సకాలంలో సిలిండర్లు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్యాస్ బుకింగ్ చేసినప్పటికీ రోజులు గడుస్తున్నా సరఫరా లేక గృహిణులు ఇబ్బందులు పడుతున్నారు.ఇటీవల సంబంధిత అధికారులు కొన్ని హోటళ్లపై తనిఖీలు నిర్వహించి సుమారు 13 గృహ సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలపై హోటల్ యజమానులపై నిత్యావసరాల వస్తువుల చట్టం, 1955 ప్రకారం 6A కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లను వాణిజ్య అవసరాలకు వినియోగించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.అయితే ఈ చర్యలు ప్రారంభ దశలోనే పరిమితమయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. మొదట్లో దాడులు నిర్వహించినప్పటికీ అనంతరం చర్యలు నిలిచిపోవడంతో అక్రమ వ్యాపారం మళ్లీ పుంజుకుందని చెబుతున్నారు.

**ఉదయం పూటనే తనిఖీలు. సాయంత్రం మళ్లీ యధావిధిగా వినియోగం :** ప్రత్యేకంగా ఉదయం సమయంలో మాత్రమే తనిఖీలు జరుగుతుండగా, సాయంత్రం వేళల్లో మూన్ పకోడీ, మిర్చి బజ్జీలు వంటి ఫుడ్ స్టాల్స్‌లో గృహ సిలిండర్లు బహిరంగంగానే వినియోగిస్తున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అధికారుల నిర్లక్ష్యంతో ఈ అక్రమ దందా నిర్బంధం లేకుండా కొనసాగుతోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఇక ఈ వ్యవహారంలో గ్యాస్ ఏజెన్సీల నిర్లక్ష్యమా, లేక డెలివరీ సిబ్బంది పాత్ర ఉందా అన్న అనుమానాలు:** సరఫరా వ్యవస్థలో లోపాలు ఉన్నాయా అనే దానిపై అధికారులు సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో గృహ వినియోగదారుల ప్రయోజనాలను రక్షించేందుకు సివిల్ సప్లై. సంబంధిత శాఖలు నిరంతర తనిఖీలు నిర్వహించి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజలకు మరింత చేరువగా పోలీసింగ్

కన్నెపల్లి నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన

డిజిపి శివధర్ రెడ్డి



**ప్రజాపక్షం / కన్నెపల్లి, బెల్లంపల్లి :**శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజలకు మరింత చేరువగా ఉండి మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జిల్లా కన్నెపల్లిలో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అంతకుముందు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, మల్టీజోన్1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి, సిపి అంబర్ కిషోర్ ఝూతో కలిసి ఆయన కన్నెపల్లికి చేరుకున్నారు. డిజిపికి మంచిర్యాల డిసిపి ఎ. భాస్కర్, బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఎస్సై భాస్కర్ రావును కుర్చీలో కూర్చోబెట్టి ఉన్నతాధికారులు శుభాకాంక్షలు తెలిపారు. డిజిపి మాట్లాడుతూ ప్రజా రక్షణలో సాంకేతికతను వినియోగించి భద్రతను మరింత కట్టుదిట్టం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నూతన భవనం ద్వారా ఆ ప్రాంతంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, సిపి అంబర్ కిషోర్ ఝూ, స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి
# అన్నా బాహు సాఠె

తెలంగాణ పిసిసి అధ్యక్షుడు
ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :**అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అన్నా బాహు సాఠే అని తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఆదివారం చంద్రశేఖర్ కాలనీ అన్నా బాహు సాఠే చౌరస్తాలో మాజీ ఎమ్మెల్సీ డి. రాజేశ్వర్ రావు సభాధ్యక్షతన హట్కర్ సమాజ్ సంఘం, ఎస్‌టి సంఘం నిజామాబాద్, మాదిగ జేఏసి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు సాఠె విగ్రహ ఆవిష్కరణ నిర్వహించారు. అశేషజన ర్యాలీతో ముఖ్య అతిథులను కంఠేశ్వర్ బైపాస్ నుండి తీసుకుని రాగా ముందుగా జెండా ఆవిష్కరణ మహారాష్ట్ర నాందేడ్ ఎంపి రవీంద్ర వసంతరావు చౌహాన్ గావించారు. విగ్రహావిష్కరణ పిసిసి అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్, సోషల్ వెల్ఫేర్ మినిస్టర్ వట్లూరు లక్ష్మణ్ గావించారు. అనంతరం గనిశెట్టి రాములు రాసిన డాక్టర్ అన్నా బాహు సాఠే జీవిత చరిత్ర విశేషాలు బ్రోచర్‌ను కభంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జిల్లా కొత్తగా ఎంపికైన గ్రామ సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు ముఖ్యఅతిథులుగా తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గిరిజన శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ అన్నా బాహు సాఠే మహారాష్ట్ర,తెలంగాణ, కర్ణాటక రాష్ట్రంలో ఉన్న హట్కారి సమాజం, మాదిగ సంఘాల అభివృద్ధికి విశేష కృషి చేశారని, మాదిగ సమాజంలో చైతన్యం కల్పించుటకు సాహిత్య శైలిలో రచన సాగిస్తూ, షాహిర్ల రూపంలో అట్టడుగు వర్గాల సమాజ సంఘటితానికి, సమాజాభివృద్ధికి తన రచనలతో దోహదపడ్డారని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, నిజామాబాద్ మేయర్ కె. ఉమారాణి, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలిత, అన్నా బాహు సాఠే గారి మనవడు సచిన్ బాబు సాఠే, నిజామాబాద్ జిల్లా డిసిసి అధ్యక్షులు తాటిపల్లి నగేష్, కాంగ్రెస్ నగర అధ్యక్షులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల సునీల్‌రెడ్డి, కోటేశ్వర్‌రావు, మహారాష్ట్ర వివిధ జిల్లాల నుండి తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాల నుండి మాలి, హట్కారి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో షాహీన్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్ లోని షాహీన్ జూనియర్ కాలేజ్ 2026 ఇంటర్ పలితాలో విశేష విద్యా ప్రావిణ్యంలో ఉన్నత ప్రమాణాన్ని నెలకొల్పింది. ఈ గర్వకారణమైన విజయంపై ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, చైర్మన్ సయ్యద్ ఐజాజ్ అహ్మద్, ఈ అద్భుత ఫలితాలు సంస్థలోని క్రమశిక్షణ, నాణ్యమైన విద్య, సమగ్ర విద్యా ప్రణాళికకు ప్రతిబింబమని తెలిపారు. ఎంపిసి విభాగంలో కాలేజ్ టాపర్ సన మహీన్ 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి గొప్ప విజయాన్ని నమోదు చేసింది. BiPC విభాగంలో ఇక్రా ఫాతిమా 1000 మార్కులకు గాను 991 మార్కులు సాధించింది. ఇతర ప్రతిభావంతులైన విద్యార్థులు జోయా ఫాలక్ (988/1000), షరియ అఫ్రీన్ (986/1000), హానియా ఫరజీన్ (985/1000), అదీబ మహీన్ (985/1000), జరా నిసార్ (984/1000), సనూడియా (982/1000) లు కాలేజీకి గౌరవం తీసుకువచ్చారు. ఫస్ట్ ఇయర్ లో సయ్యద్ అరీబ్ 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి కాలేజ్ టాపర్, షేఖ్ అనాస్ (465/470), సయ్యద్ జయిద్ (462/470) కనబర్చారు. అదనంగా, 100 మందికి పైగా విద్యార్థులు Physics, Chemistry, Botany, మరియు Zoology విషయాల్లో పూర్తి మార్కులు సాధించగా, సుమారు 34 మంది విద్యార్థులు 90 కంటే ఎక్కువ మార్కులు సాధించడం ద్వారా కాలేజీ యొక్క సమగ్ర విద్యా శక్తిని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చైర్మన్ సయ్యద్ ఏజాజ్ అహ్మద్ ఈ అసాధారణ ఫలితాలు క్రమశిక్షణతో కూడిన వాతావరణం, స్పష్టమైన విద్యా ప్రణాళిక, ప్రతి వారం నిర్వహించే పరీక్షలు, నిరంతర పర్యవేక్షణ, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ ఫలితమే. షాహీన్ జూనియర్ కాలేజ్ లో దేశం నలుమూలల నుంచి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను సమీకరించి, విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నాం. కేవలం రెండు సంవత్సరాల తక్కువ కాలంలో ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించడం మాకు గర్వకారణం అని తెలిపారు. అలాగే, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కరీంనగర్ ప్రజలందరికీ వారి అపారమైన మద్దతు, విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నల్లాలకు కరెంట్ మోటార్లు బిగించిన ఇండ్లపై ఆకస్మిక తనిఖీ



ప్రజాపక్షం/మంథని: వేసవి కాలం నీటి కొరత నివారణ చర్యల్లో భాగంగా మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ పరిధిలోని 7 వ వార్డు (ఉస్మాన్ పుర) లో నల్లాలకు మోటర్లు బిగించిన ఇండ్ల పై మున్సిపల్ సిబ్బంది ఆకస్మిక తనిఖీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ప్రతి రోజు తనిఖీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. నల్లాలకు కరెంటు మోటర్లు బిగించిన వారి మోటార్స్ సీజ్ చేసి జరిమాన విధించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# అరపేటలో ఇందిరమ్మ గృహం ప్రారంభం



ప్రజాపక్షం /మెట్‌పల్లి : మెట్‌పల్లి పట్టణంలోని 5వ వార్డు అరపేటలో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని, గృహాల కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్,వార్డు కౌన్సిలర్ స్థానిక ప్రజలు,తదితరులుపాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో రోడ్డు ప్రమాదం

ప్రజాపక్షం/మెట్‌పల్లి:జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందగా, మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు.వెంకట్రావుపేట్‌కు చెందిన ఇల్లెందుల సాగర్ (28) తన గ్లామర్ బైక్ (TS02EP 3198)పై స్నేహితుడు శివను వెనుక కూర్చో బెట్టుకొని మార్కెట్ నుంచి వెల్లుల వైపు వెళ్తుండగా, రాత్రి సుమారు 11:30 గంటలకు పాత బస్టాండ్ చౌరస్తా వద్ద ప్రమాదం చోటుచేసుకుంది.మెట్‌పల్లి నుంచి కోరుట్ల వైపు వెళ్తున్న లారీ (TG21T2628)ను నడుపుతున్న డ్రైవర్ దినేష్ కుమార్ అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడిపి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడిపోవడంతో తీవ్ర గాయాల పాలయ్యారు.గాయపడిన వారిని వెంటనే మైత్రి ఆసుపత్రికి తరలించగా, సాగర్ చికిత్స పొందుతూ రాత్రి 11:50 గంటలకు మృతి చెందాడు. గాయపడిన శివను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రికి తరలించారు.మృతుని తమ్ముడు ఇల్లెందుల సతీష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మెట్‌పల్లి ఎస్ఐ పబ్బా కిరణ్ కుమార్ తెలిపారు.

# వాకర్స్ సభ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తా

## విహారయాత్రలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్

ప్రజాపక్షం/మంథని : మంథని వాకర్స్ సభ్యుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విహారయాత్ర కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ సౌకర్యార్థం కోసం మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ లో మరో పెద్ద ఓపెన్ జిమ్ పురుషుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వాకర్స్ సమస్యల పరిష్కరిస్తామని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి విహారయాత్రలు స్నేహ భావాన్ని పెంపొదిస్తాయని విహారయాత్రల ద్వారా మానసిక ప్రశాంతత ఐక్యత పెంపొందిస్తుందని ఆయన తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్ ,ఉపాధ్యక్షుడు వేల్పుల గట్టయ్య తో పాటు వాకర్స్ నాయకులు కొమురోజు మారుతి, కొమురోజు చంద్రమోహన్ ,ఎక్కేటి అనంతరెడ్డి ,అంకరి ప్రకాష్, దేవల్ల విజయ్ కుమార్, ఆకుల రాజబాబు ,జంజర్ల శంకర్ ,చిట్టిమల్ల సంతోష్ ,ఎల్ల కిష్టయ్య, కర్రు శ్రీనివాస్, కర్రు సురేష్ ,పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విజయదుంధుభి

ప్రజాపక్షం/కరీంనగర్:ఇంటర్2026 ప్రథమ ,ద్వితీయ ఫలితాలలో కరీంనగర్ శ్రీచైతన్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయభేరి మ్రోగించారు. బుధవారం ప్రకటించిన ఫలితాలలో శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీ చైతన్య విద్యా సంస్థల అధినేత ముద్దసాని రమేష్ రెడ్డి అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను బొకెలతో సత్కరించారు. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా అభ్యసించి గణనీయమైన మార్కులు సాధించి మెరుగైన ఫలితాలను రాబట్టారు. అంకిత భావంతో కృషి చేస్తే, సాధించలేనిది ఏదీ లేదని నిరూపించారు. ప్రతిభావంతుల వివరాలు రెండవ సంవత్సర ఫలితాలలో యంపిసి నందు 995 (బి.శశికుమార్, కె.మైత్రి, యు.చారు హాసిని) 994 (యం.సాత్విక, శ్రీ. శ్రీనిత్య, డి.ప్రవల్లిక) 990 కి పైగా (20 విద్యార్థులకు) బై.పి.సి నందు 994( బి.లహరి, ఓ.శివాసన్) 994 (సి.హెచ్.కార్తిక్) 980 కి పైగా (18 విద్యార్థులకు), యం.ఇ.సి నందు 974 పి వల్లివి రాజయ్య, సిఇసి నందు 984 అంజలి కిలేరి మార్కులు సాధించిరు. మొదటి సంవత్సర ఫలితాలలో యం.పి.సి. నందు బి.ప్రశాంత్ గౌడ్ 468, 467(జి.అక్షర, ఇ.అక్షయ, కె.గిడ్డి, యం.కళ్యాణి), 466 (10 విద్యార్థులకు), 461 కు పైగా (44 విద్యార్థులకు) బిపిసి నందు 438 (డి.మేఘన, ఎ.సిద్దార్థ్) 437 (డి.మనో), 431 పైగా (8 విద్యార్థులకు) యంఈసి నందు పి.లిఖిత గుప్త 494, సిఈసి నందు సిహెచ్.శివాత్మిక రెడ్డి 490 మార్కులు సాధించారు. నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని తెలిపారు. శ్రీ చైతన్య గ్రూఫ్ అఫ్ జూనియర్ కళాశాలలు స్థాపించిన నాటి నుండి రాష్ట్ర స్థాయి ర్యాంకులకు కేరాఫ్ గా నిలవడం సంతోషంగా ఉందన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య కళాశాలల డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ మల్లారెడ్డి, రాధాకృష్ణ, మోహన్‌రావు, ఏజియం శ్రీనివాస్, అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# రోబోటిక్ సర్జరీ యంత్రాన్ని ప్రారంభించిన కెటిఆర్

ప్రజాపక్షం/కరీంనగర్:కరీంనగర్ లోని రెనే హాస్పిటల్ లో ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటిసారిగా రోబోటిక్ మోకాలు కీలుమార్పిడి చికిత్సను బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, మాజీమంత్రి గంగుల కమలాకర్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. రెనే హాస్పిటల్లో వాలిస్ కంపెనీకి చెందిన సుమారు ఐదు కోట్ల విలువ చేసే అత్యాధునిక రోబోటిక్ సర్జరీ యంత్రాన్ని ప్రారంభించారు.అనంతరం లక్కీ డ్రా ద్వారా 15 మంది ఉచిత కీలు మార్పిడికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కె.టి.ఆర్ మాట్లాడుతూ, ఇలాంటి అత్యాధునిక వైద్య సదుపాయాలను జిల్లా కేంద్రాల్లో కూడా అందుబాటులోకి తెచ్చిన రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా.బంగారి స్వామిని మరియు డా.రజనీ ప్రియదర్శిని లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా చైర్మన్ డా.బంగారి స్వామి మాట్లాడుతూ తను ఈ వైద్య రంగంలో ఉన్నన్ని రోజులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తమ కుటుంబం అంతా వైద్య సేవకే అంకితం అని అన్నారు. సుమారు 180 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వారిలో నుండి 15 మందిని ఎంపిక చేసి వారికి పూర్తి ఉచితంగా మోకాలు కీలు మార్పిడి చికిత్సను రాబోయే నెల రోజుల్లోగా నిర్వహిస్తామని అన్నారు, మిగతా వారికి అతి తక్కువ ఖర్చులో ఈ ఆపరేషన్ చేస్తామని ఈ సదవకాశాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మున్సిపల్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణా రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బోయినపల్లి నర్సింగ రావు, రెనే హాస్పిటల్ వైద్యులు , హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో వాలిస్ కంపెనీ ప్రతినిధులు భాస్కర్, సంతోష్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది , పేషెంట్లు పాల్గొన్నారు.

# మంథని బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ

## ఎంపిసిలో 987మార్కులతో శ్రీజ, 975 మార్కులతో పెండ్యాల శ్రీనిధిల ప్రభంజనం

ప్రజాపక్షం/మంథని :మంథని, ఏప్రిల్ 12: 2026 ఇంటర్ ఫలితాల్లో ప్రైవేటు కాలేజీలకు ఏమాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సత్తా చాటాయి. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం తగ్గినా అత్యధిక మార్కులు కైవసం చేసుకుని మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారు. ఇంటర్మీడియట్ సీనియర్, జూనియర్ విభాగాల్లో ఉత్తమ మార్కులు సాధించి కళాశాలకు మంచి గుర్తింపు తెచ్చారు. విద్యార్థులను ఆయా కళాశాలల అధ్యాపకులు అభినందించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కళాశాలకు చెందిన గుండోజు శ్రీజ 1000 మార్కులకు 987, పెండ్యాల శ్రీనిధి 1000 మార్కులకు గాను 975 మార్కులు సాధించి తమ సత్తా చాటారు. బైపీసీ విభాగంలో శనిగరం సుధీష్ణ 1000 మార్కులకు గాను 961 మార్కులు సాధించారు.ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో వేముల మహిత 470 మార్కులకు 464 మార్కులు, తోట హాసిని 458, బైపీసీ విభాగంలో కోడూరి శివాని 440 మార్కులకు గాను 434 మార్కులు, నాగుల లక్ష్మీ ప్రసన్న430 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో గన్నవరం సమవర్దిని 500 మార్కులకు 421, హెచ్ ఈ సి విభాగంలో బోయిని శ్రీ లాలిత్య 500 మార్కులకు గాను 478 మార్కులు సాధించి సత్తా చాటారు. ఈ ఏడాది ఇంతటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థులకు, సహకరించిన అధ్యాపకులు వారి తల్లిదండ్రులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ప్రభుత్వ బాలికల కళాశాల ప్రిన్సిపల్ బాలోజీ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని గొప్ప ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# పరీక్షలో ఫెయిల్ అయితే కుంగిపో వద్దు

## జెజెఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొమురవెల్లి భూమేష్

ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :లంగాణ రాష్ట్రంలో ఆదివారం ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదలైన నేపథ్యంలో విద్యార్థులు, ధైర్యంగా ఉండాలని అనుకున్న మార్కులు ,ర్యాంకులు రాకపోయినా ఫెయిల్ అయినా నిరాశకు గురి కావద్దని మరోసారి ప్రయత్నించాలని జననీ జన్మభూమి స్టూడెంట్స్ సూసైడ్ అండ్ క్రైమ్స్ ఎరాడికేషన్ సొసైటీ(జె జె ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కొమురవెల్లి భూమేశ్ రాష్ట్ర కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ, మార్కులు జీవితం కాదని, పరీక్షల్లో వచ్చే మార్కులు, ర్యాంకులు మీ జ్ఞానానికి లేదా నైపుణ్యానికి పూర్తి ప్రమాణాలు కావని, పరీక్షల్లో ఫెయిల్ అయితే జీవితంలో ఓడిపోయినట్లు కాదని అన్నారు.అదేవిధంగా విద్యార్థుల తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంటుందని ఫలితాలు వచ్చిన సమయంలో తల్లిదండ్రులు తమ బిడ్డలను మందలించకుండా, వారితో స్నేహపూర్వకంగా ఉంటూ ధైర్యం చెప్పాలని అన్నారు. తొందరపాటు నిర్ణయాలు వద్దని, నిరాశతో అఘాయిత్యాలకు పాల్పడితే కుటుంబానికి, దేశానికి తీరని శోకాన్ని మిగిల్చిన వారవుతారన్న వారు జీవితం ఒక్కసారి పోతే తిరిగి రాదని, సమస్యకు మాత్రం ప్రయత్నం చేస్తే పరిష్కారం ఉంటుందని ఆయన గుర్తు చేశారు. అలాగే ఒకవేళ ఆశించిన ఫలితాలు రాకపోతే రీకౌంటింగ్, రీవాల్యుయేషన్ లేదా సప్లిమెంటరీ పరీక్షల ద్వారా మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించవచ్చని స్పష్టం చేశారు. అదేవిధంగా నచ్చిన రంగంలో రాణించండని చెబుతూ, ప్రపంచంలో ఎంతోమంది పరీక్షల్లో విఫలమై, తమకు నచ్చిన ఇతర రంగాల్లో అద్భుతాలు సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పరీక్షా ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు ఎవరైనా మానసిక వేదనకు లేదా నిరాశకు గురైతే, వారికి అండగా ఉంటామని భూమేష్ తెలిపారు. కౌన్సెలింగ్ లేదా సహాయం కోసం 9705674335, నంబర్లో సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యమంలో జె జె ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు బి .రాజేందర్, డా.వి.పవన్, డా.ఎస్.నాగేంద్ర శర్మ, పి.రాజేశ్, యా.సాయి క్రిష్ణ ,గీతా విద్యాలయం ప్రిన్సిపాల్ శివ కుమార్,అధ్యాపకులు శ్రీనివాస్ రావ్, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామంతో రోగాలు దూరం

## జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి

**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్:** నిత్యం వ్యాయామం చేయడంతో రోగాలు దారికి చేరవని జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని వివేకానంద మినీ స్టేడియంలో డెయిలీ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వ సభ్య సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి సమీండ్ల వాణి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం, శారీరక దృఢత్వానికి వాకింగ్ వంటి అలవాట్లు ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి రోజువారీ వ్యాయామం చేయాలని సూచించారు. వివేకానంద మినీ స్టేడియంలో వాకర్స్‌కు అవసరమైన సౌకర్యాల అభివృద్ధికి మున్సిపాలిటీ తరపున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు స్థానిక కౌన్సిలర్ అరవ లక్ష్మి, అసోసియేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకు,వాకర్స్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ భర్తకు గాయాలు

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:**జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కోజన్ కొత్తూరు గ్రామ సర్పంచ్ సల్లా రక్షిత భర్త అయినా పురుషోత్తం కారులో మెట్పల్లి వైపు బయలుదేరుతున్న క్రమంలో అమ్మకపేట సమీపంలో ఆదివారం ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు బోల్తా పడి గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పురుషోత్తంతోపాటు అదే కారులో ప్రయాణిస్తున్న పక్క గ్రామమైన కేశపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోశెట్టి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.విషయం తెలిసిన కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు ఆసుపత్రికి వెళ్లి గాయపడిన వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. పరామర్శించిన వారిలో టీజేఎస్ నాయకులు కంతి మోహన్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఏలాల వెంకటరెడ్డి,డైరెక్టర్ భూస రాజేశ్వర్ తదితరులున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**ప్రజాపక్షం /సారంగాపూర్:**జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోచంపేట, లచ్చక్కపేట గ్రామాల్లో ఆదివారం నిరుపేదలకు గూడు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. గ్రామాల్లో ఇళ్ల లబ్ధిదారుల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో సలీం, ఎస్సై గీత, సర్పంచులు రెంటం జగదీష్, చెట్లపల్లి రమ భాస్కర్, ఆకుల రమేష్, సొల్లు సురేందర్, దామెర రుషేంద్ర శంకర్ రెడ్డి, మేకల శేఖర్, కొలపాక రాధ రాజు, మాజీ ఎంపిపి జమున శ్రీనివాస్, మాజీ జెడ్పీటిసి మనోహర్ రెడ్డి, నాయకులు గురునాథం మల్లారెడ్డి, శేఖర్ గౌడ్, తోట లక్ష్మణ్, అలీం, మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బీర్‌పూర్ ప్రభుత్వ కళాశాలలో 88.95 శాతం ఉత్తీర్ణత

**ప్రజాపక్షం/బీర్‌పూర్ :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఆదివారం వెలుబడిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులైనప్పటికీ, ప్రైవేటు కళాశాలలకు దీటుగ్గా మార్కులు సాధించి సర్కారు చదువు..వెలుగుల బాట అని బీర్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మరోసారి నిరూపించారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా, అత్యుత్తమ ఫలితాలతో ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షల్లో సత్తా చాటారు. కేవలం తక్కువ ఖర్చుతోనే నాణ్యమైన బోధన, అనుభవజ్ఞులైన అధ్యాపకుల మార్గదర్శకత్వంలో పేద, మధ్యతరగతి విద్యార్థులు అద్భుత శిఖరాలను అధిరోహించగలరని ఈ ఫలితాలు స్పష్టం చేస్తుకళాశాల పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టారు.ఉత్తీర్ణత శాతం వివరాలు:ఈ ఏడాది కళాశాలనుండి మొత్తం172 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 153 మంది విద్యార్థులు ఒత్తిన్నత సాధించి 88.95శాతం ఉత్తీర్ణతను నమోదు చేసింది.ద్వితీయ సంవత్సరం లొ 89 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 83 మంది 93.26 శాతం ఉత్తీర్ణులయ్యా రు.ప్రథమ సంవత్సరం లో 83 మందికి గాను 70 మంది విద్యార్థులు 84.34 శాతంతో ఉత్తీర్ణత సాధించారు.కళాశాల టాపర్లు..ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వి. సమత (బైపిసి) 1000 మార్కులకు గాను 968 మార్కులు సాధించి కళాశాల ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే సి.హెచ్. రాగిణి (ఎం.పి.సి) 954 మార్కులతో, కె. స్ఫూర్తి (సి.ఇ.సి) 916 మార్కులతో తమ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభను చాటారు. కె. మహేష్ 647 మార్కులు హెచ్.ఈ.సి సాధించారు.ప్రథమ సంవత్సరంలోనూ అదే జోరు:మొదటి సంవత్సరం ఫలితాల్లో బి. రామ్ చరణ్ (ఎం.పి.సి) 432 మార్కులతో టాపర్‌గా నిలవగా, బి. ప్రసాద్ (సి.ఇ.సి) 403 మార్కులు, కె. రమ్య (బై.పి.సి) 389 మార్కులు మరియు సి.హెచ్. జశ్వంత్ 328 మార్కులతో హెచ్.ఈ.సి ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ వంగల రామకృష్ణ ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ,ప్రైవేట్ కళాశాలల్లో వేల రూపాయల ఫీజులు చెల్లించలేక ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులకు ఈ ఫలితాలు ఒక భరోసా నిస్తున్నాయి. అనుభవజ్ఞులైన సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్స్, ప్రశాంతమైన వాతావరణం, ప్రభుత్వ పర్యవేక్షణలో సాగే బోధన వల్ల విద్యార్థులు ఒత్తిడి లేకుండా చదివి రాణించవచ్చని ఈ విజయం నిరూపిస్తోందనీ తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు పేదల పాలిట వరం

## ఎఎంసి చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**ప్రజాపక్షం/పెగడపల్లి :** పెగడపల్లి మండలంలోని నందగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరై, నిర్మాణం పూర్తి చేసుకున్న సుంకరి రేణుక రవి అనే లబ్ధిదారు గృహప్రవేశ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ ధనాల రజిత సురేష్‌తో కలిసి హాజరై, రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశాన్ని ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదలకు ఇళ్లను మంజూరు చేస్తోందని రాములు గౌడ్ పేర్కొన్నారు. లబ్ధిదారులు సొంతింటి కల నెరవేర్చుకుని సంతోషంగా ఉన్నారని, ఇది ప్రభుత్వ విజయమని తెలిపారు. మంత్రి లక్ష్మణ్ కుమార్ గారి సహకారంతో రాబోయే రోజుల్లో గ్రామంలో మిగిలి ఉన్న అర్హులైన పేదలందరినీ గుర్తించి, వారికి కూడా ఇళ్లు మంజూరు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, వెంగలాయిపేట్ సర్పంచ్ మోకినపల్లి గోపాల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి తిరుపతి, పూసాల తిరుపతి, చాట్ల విజయభాస్కర్, తౌటు గంగాధర్, పటేల్ సత్యనారాయణ రెడ్డి, గోపు అశోక్ రెడ్డి, వాడే సత్యనారాయణ రెడ్డి, గర్వాంద రమేష్ గౌడ్, నీరటి రాజ్ కుమార్, పూరెల్ల లచ్చ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** ప్రైవేట్ కాలేజీలే కాదు ప్రభుత్వ కాలేజీల్లో చదివి ర్యాంకులు సాధించవచ్చు అని నిరూపించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు. నేడు విడుదల చేసిన ఇంటర్ ఫలితాలలో గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 72శాతం ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ ఏనుగుల మల్లయ్య తెలిపారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో గడ్డం రశ్మిత 1000 మార్కులకు 944 సాధించింది .బైపిసి లో ముదేల్ల వెంకటేష్ 844,ప్రథమ సంవత్సరంలో ఫలితాలలో గాదం రిచా 470 మార్కులకు గాను 410, సల్లూరి సమన్వి 403, ఎండి



రుమాన 500 గాను 360, బైపీసీ నందు నార్ల యోగిత 440 మార్కులకు గాను 338 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ ఏనుగుల మల్లయ్య అభినందించారు.

# సత్తా చాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ సంవత్సరం ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం టాపర్లు:MPC M. లవిష 979/1000, BIPC K. నవీన 971, CEC: K. రతిక 935, HEC: E. అర్చన 701, ప్రథమ సంవత్సరం టాపర్లు MPC U.పావని 467/470, BIPC A. జెస్సికా 428/440, CEC B.మయూరి 459/500, HEC: M.నితిన్ 456 ఈ ఫలితాలతో కళాశాల మరో



సారి రాష్ట్రస్థాయిలో తన ప్రతిభను చాటుకుందని ప్రిన్సిపల్ ఆసం సంజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపల్ ఆసం సంజీవ్,అధ్యాపకులు అభినందించారు.

# రంగుల అద్దకానికి బయలుదేరిన పెద్దమ్మ తల్లి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలో గ్రామ దేవత దుబ్బ మీది పెద్దమ్మ తల్లి కి ముదిరాజ్ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ప్రముఖ పోతరాజు జంగా ధ్యావతి సుదర్శన్ ఆధ్వర్యంలో ఆదివారం పోతరాజులు ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ప్రత్యేక వాహనములో డప్పు చప్పుల్లతో పోతరాజుల విన్యాసాల నడుమ పెద్దమ్మతల్లి మహాలక్ష్మి వాడకట్టులోని సంఘ భవనంలోకి రంగుల అద్దాకానికి బయలుదేరింది. తిరిగి ఈనెల 26న పెద్దమ్మ తల్లి రంగుల అద్దకము చేసుకొని ఆలయానికి చేరుకుంటుందని, వచ్చే నెల రెండున అన్న ప్రసాదము,3న బోనాలు తీయబడుతుందని ముదిరాజ్ సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి. నవీన్ కుమార్,గ్రామ సర్పంచ్ బద్దం గోపి, ఉపసర్పంచ్ నాంపల్లి రమేష్,వి డీ సీ సభ్యులు,అన్ని కుల సంఘాల సభ్యులు,ముదిరాజ్ సంఘ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

# యువత క్రీడలను అలవర్చుకోవాలి




**ప్రజాపక్షం/మల్లాపూర్:** సిర్పూర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిర్పూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ ను ఎస్సై అనిల్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ నేటి సమాజంలో యువత మాదక ద్రవ్యాలకు,చెడువాలు వాళ్లకు దూరంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ క్రీడలను అలవర్చుకోవడం ద్వారా ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని పెంపొందించుకుంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంట సౌజన్య శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, ఉప సర్పంచ్ సోమ నాగార్జున్ రెడ్డి,నాయకులు బద్దం రాజశేఖర్ రెడ్డి ,మిల్కా నవీన్ రెడ్డి ,క్రీడాకారులు, తదితరులున్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/మల్యాల:** గడ్డి మందు తాగి చికిత్స పొందున్న వ్యక్తి మృతి చెందిన ఘటన జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట లో శనివారం జరిగింది. ఎస్సై నరేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ముత్యం పేట గ్రామానికీ చెందిన మల్యాల భూమయ్య (62)అనే వ్యక్తి భార్య కొద్ది సంవత్సరాల క్రితం చనిపోవడం తో తన ఇంటి వద్దనే ఒంటరిగా ఉంటూ మద్యానికి బానిస అవ్వడంతో పాటు అనారోగ్య సమస్యలు తోడవడంతో ఒంటరితనాన్ని భరించలేక శనివారం ఉదయం గడ్డి మందు తాగడంతో బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న తన పెద్ది కూతురు వెంటనే 108 అంబులెన్స్లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా అదే రోజు రాత్రి చనిపోయినట్లు ఎస్సై వివరించారు. మృతుని పెద్దకూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా వెంకటేశ్వర కళ్యాణం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** రేగుంట గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం స్వామివారి కల్యాణాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. అంతకుముందు స్వామివారి ఉత్సవమూర్తులను పల్లకి సేవలో ఊరేగింపు చేపట్టి కల్యాణాన్ని వేద పండితుల వేద మంత్రాలతో కన్నుల పండువగా జరిపించారు. కాగా ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వేడుకల్లో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా అనంతరం పాలకవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీట్ల లహరి రాజేష్,ఉప సర్పంచ్ నందిని, మాజీ సర్పంచ్ రామా గౌడ్ ,తిరుపతిరెడ్డి,నల్లరాజేశం,మల్లేష్,రాజన్న,రాజు,తదితరులు ఉన్నారు.

# పుస్తకాలతోనే ఉజ్వల భవిష్యత్తు

## రెబ్బెన పోలీస్ గ్రంథాలయాన్ని ప్రారంభించిన డిజిపి శశిధర్ రెడ్డి



**ప్రజాపక్షం/రెబ్బెన :** యువత మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తక పఠనంతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలంగాణ రాష్ట్ర డిజిపి బి.శశిధర్ రెడ్డి సూచించారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలోని పాత పోలీస్ స్టేషన్ భవనంలో ఏర్పాటు చేసిన అత్యాధునిక గ్రంథాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువత పోటీ పరీక్షల్లో రాణించేందుకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ గ్రంథాలయాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఏర్పాటు చేసి న ఈ వనరులను యువత సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు.జిల్లా ఎస్పి నితి కా పంత్, ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్, సిఐ సంజయ్, ఎస్సై వెంకటకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో సిరి మెరుపులు

## రాష్ట్ర స్థాయిలో మందమర్రి విద్యార్థిని ప్రతిభ

**ప్రజాపక్షం/మందమర్రి :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో మందమర్రి పట్టణానికి చెందిన గంగిపెల్లి సిరి రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఆమె మొత్తం 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి అత్యుత్తమ గ్రేడ్ పొందింది. గంగిపెల్లి రాజేశం, పద్మ దంపతుల కుమార్తె సిరి ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కళాశాలలో విద్యనభ్యసిస్తోంది. సబ్జెక్టుల వారీగా సంస్కృతంలో 99, ఇంగ్లీష్‌లో 79, గణితంలో 75+75, ఫిజిక్స్ 60, కెమిస్ట్రీలో 60 మార్కులు సాధించింది. విద్యార్థిని సిరి సాధించిన ఈ ఘనతపై తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కార్మికుల శ్రమను ప్రభుత్వం దోపిడీ చేస్తోంది

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యుత్ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తోందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి విమర్శించారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్లకు ఆయన ఆదివారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టిజన్, అన్ మ్యాండ్, పీస్ రేట్ కార్మికుల సమస్యలను పట్టించుకోలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వారిని ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లు, ఆర్టిజన్లకు స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేసి ఏపిఎస్ఈబి నిబంధనలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీస్ రేట్ కార్మికులకు జీవో 11 ప్రకారం కనీస వేతన చట్టాన్ని వర్తింపజేయాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు బిజెపి అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కార్పొరేటర్ కస్తూరి నాగ రాజు, కమలాకర్ రావు, కుర్రే చక్రవర్తి, జయరామ రావు, ముదాం మల్లేష్, నాగుల రాజన్న పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్



**ప్రజాపక్షం/కాగజ్ నగర్ :** అన్ని దానాలకన్నా రక్తదానం మహాదానమని, ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ. వెంకట్ పిలుపునిచ్చారు. ఆదివారం కాగజ్ నగర్ పట్టణంలోని ఆదిత్య నర్సింగ్ హోమ్ లో టిఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతులు, సంఘం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అత్యవసర పరిస్థితుల్లో బాధితుల ప్రాణాలు కాపాడేది రక్తమేనని పేర్కొన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ షాహిన్ సుల్తానా, వైస్ చైర్ పర్సన్ అనిత మాట్లాడుతూ ప్రమాదాలు, శస్త్రచికిత్సల సమయంలో రక్తం అవసరమైన వారికి రక్తదాతల సహకారం కీలకమని చెప్పారు. ఈ శిబిరంలో ఉపాధ్యాయులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు వైద్య శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి ఉషన్న, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రాజవేణు, డాక్టర్ రావూజీ, డాక్టర్ సునీత, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఎంఈఓ ప్రభాకర్, మేడి చరణ్‌దాస్, చిలుకూరి సత్యనారాయణ, కటుకం మధుకర్, నాయకులు ఇందు రావు, ప్రీతి, రమేష్, రాజ కమలాకర్ రెడ్డి, మహిపాల్, త్రివేణి, వినోద, ఆనంద్ కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చట్ట సభల్లో ప్రవాసులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలి

## తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి దుబాయ్ అధ్యక్షులు రాజుగౌడ్

**ప్రజాపక్షం/జన్నారం :** ప్రవాస భారతీయులకు చట్ట సభల్లో నామినేటెడ్ పోస్టులు కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి యుఎఇ దుబాయ్ శాఖ అధ్యక్షులు ఎరుకల రాజు గౌడ్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్ఆర్ఐ అడ్వైజర్ కమిటీ వైస్ చైర్మన్ మంద భీం రెడ్డితో జరిగిన సమావేశంలో ఆయన ఈ ప్రతిపాదనను ప్రస్తావించారు. ఈ సందర్భంగా రాజుగౌడ్ మాట్లాడుతూ ప్రవాస భారతీయులు తమ శ్రమతో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఎంతో తోడ్పడుతున్నారని తెలిపారు. రాజ్యసభలో వివిధ రంగాల ప్రముఖులకు అవకాశం కల్పించినట్లే, ప్రవాసుల కోసం ప్రత్యేక నామినేటెడ్ కోటా ఏర్పాటు చేయాలని సూచించారు. దీని వల్ల వీసా సమస్యలు, పెట్టుబడులు, ఆస్తి వివాదాల వంటి ప్రవాసుల ఇబ్బందులు చట్ట సభల్లో చర్చకు వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఇది రిజర్వేషన్ కాదని, వారి సేవలకు ఇచ్చే గౌరవంగా గుర్తించాలని కోరారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని మంద భీం రెడ్డి హామీ ఇచ్చారని రాజుగౌడ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులతో కూడా చర్చలు జరుపుతున్నామని, త్వరలో మరిన్ని వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమితి ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# 2028లో రాష్ట్రంతో పాటు జిల్లాలో గులాబీ జెండా ఎగరాలి

## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**ప్రజాపక్షం/మంచిర్యాల :** వచ్చే 2028 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంతో పాటు మంచిర్యాల జిల్లాలో బిఆర్ఎస్ జెండా ఎగరాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపునిచ్చారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆదివారం మంచిర్యాలకు వచ్చిన ఆయన నస్పూర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ సింగరేణిలో 16 వేల మందికి వారసత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ దేనని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కొత్త ఉద్యోగాలు ఇవ్వకపోగా, తాము ఇచ్చిన ఉద్యోగాలపై విచారణ జరిపిస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి బావమరిది సృజన్ రెడ్డి కనుసన్నల్లో సింగరేణిలో భారీ అవినీతి జరుగుతోందని, దీనిపై ఏసిబి లేదా సిట్ తో విచారణ జరిపించాలని రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్కలకు సవాల్ విసిరారు. మెడికల్ బోర్డు నిర్వహించి డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వకుంటే సింగరేణి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించి, బొగ్గు గనుల్లో అగ్గి మండిస్తామని హెచ్చరించారు. మంచిర్యాలకు మెడికల్ కాలేజీ మంజూరు చేసింది కూడా తమ ప్రభుత్వమేనని కెటిఆర్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును విమర్శించే వారు నేడు జిల్లాలో పంటల దిగుబడిని గమనించాలని సూచించారు. 52 కోట్లతో తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కడతామనడం సరికాదన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించిన ప్రజలు ఇప్పుడు సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యేలు, మంత్రుల గల్లా పట్టుకుని నిలదీయాలని కోరారు. మహిళలను కోటీశ్వరులను చేస్తానని చెప్పి మాట తప్పిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి బీఆర్ఎస్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి , అనిల్ జాదవ్, మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు, నాయకులు విజిత్ రావు, చిలుముల రాకేష్, జాన్సన్ నాయక్, బోడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ గృహప్రవేశ వేడుకల్లో ఆడే గజేందర్



**ప్రజాపక్షం/నేరడిగొండ:** మండలంలోని కుప్టీ గ్రామంలో ఇందిరమ్మ పథకం లబ్ధిదారులు ఆకుల అనితప్రభాకర్ దంపతుల గృహప్రవేశ కార్యక్రమానికి బోథ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్ ఆదివారం హాజరయ్యారు. నూతన గృహంలోకి ప్రవేశించిన లబ్ధిదారులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదవారికి కూడు, గూడు, పని కల్పించడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పేదవాడి సంతోషమే ప్రభుత్వ విజయమని, ప్రతి లబ్ధిదారునికి ఇందిరమ్మ ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బద్దం పోతారెడ్డి, సద్దాం, రామోజీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రవికాంత్ యాదవ్‌కు బీపీ మండల్ అవార్డ్



**ప్రజాపక్షం/తలమడుగు:** బహుజన అభివృద్ధి కోసం వివిధ రంగాల్లో సేవలందిస్తున్న ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేకల రవికాంత్ యాదవ్‌కు ప్రతిష్టాత్మక బీపీ మండల్ అవార్డు వరించింది. బహుజన రాజ్యాధికార సాధన సమితి, ఉద్య ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డును ప్రకటించారు. ఈ నెల 13న హైదరాబాద్ లోని సురవరం ప్రతాపరెడ్డి ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో బహుజన మేదావుల చేతుల మీదుగా రవికాంత్ ఈ అవార్డును అందుకోనున్నారు. బహుజనుల అభ్యున్నతి లక్ష్యంగా సామాజిక సేవ, యువతలో చైతన్యం కల్పించడం వంటి కార్యక్రమాల్లో ఆయన చేసిన కృషిని గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తలమడుగు మండలానికి చెందిన యువ నాయకుడికి ఈ గౌరవం దక్కడం పట్ల పలువురు సామాజిక, రాజకీయ విశ్లేషకులు, మేధావులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# బరంపూర్ గుట్టపై అంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

**ప్రజాపక్షం/తలమడుగు:** మండలంలోని బరంపూర్ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో రుయ్యాడి గ్రామానికి చెందిన గోక సుభాష్‌రెడ్డిలక్ష్మి దంపతులు నిర్మించిన 30 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని శనివారం ఘనంగా ప్రతిష్టించారు. వేద పండితుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శాస్త్రోక్తంగా జరిగిన యజ్ఞ హోమాదుల అనంతరం ఈ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విగ్రహ దాతలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామి ప్రతిష్ఠతో ఈ ఆధ్యాత్మిక క్షేత్ర మహిమ మరింత పెరిగిందని భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు శ్రీకాంత్, కశ్యప్, స్వస్తిక్ ఆలయ కమిటీ అధ్యక్షులు కేదారేశ్వరరెడ్డి, మల్లేష్, మోహన్‌రెడ్డి, మౌనిష్‌రెడ్డి, రఘుకుల్‌రెడ్డి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుమ్మిడిహెట్టి బస్సు సేవలు పునఃప్రారంభం

**ప్రజాపక్షం/కౌటాల:** కౌటాల మండల కేంద్రం నుండి తుమ్మిడిహెట్టి వరకు నిలిచిపోయిన బస్సు సేవలు ఎట్టకేలకు ఆదివారం పునఃప్రారంభమయ్యాయి. ఎమ్మెల్సీ దండే విట్టల్ ప్రత్యేక చొరవ తీసుకోవడంతో మొగడ్ ధగడ్, విర్ధండి, గుండాయిపేట గ్రామాల మీదుగా నడిచే ఈ బస్సు సర్వీసును తిరిగి ప్రారంభించారు. చాలా కాలంగా బస్సు సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విర్ధండి గ్రామ ప్రజలు బస్సు పునఃప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి చేరుకున్న బస్సుకు తోరణాలు కట్టి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆనందం పంచుకున్నారు.

## 20 వరకు ఇంటర్ సప్లమెంటరీ ఫీజు

### రీకౌంటింగ్/రీవాల్యుయేషన్ చెల్లించవచ్చు : డీఐఈఓ

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 202526 సంవత్సరంలో ఫెయిల్ అయిన విద్యార్థులు ఏప్రిల్ 13 నుంచి 20 వరకు సంబంధిత కళాశాలలో సప్లమెంటరీ పరీక్ష ఫీజును చెల్లించవచ్చని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ తెలిపారు. రీకౌంటింగ్ చేయించుకోదలుచుకున్న విద్యార్థులు రూ.100 ల రుసుము, రీవాల్యుయేషన్ స్కాన్ కాపీ పొందటానికి రూ.800 లను మీసేవ ద్వారా ఈనెల 13 నుంచి 20 వరకు చెల్లించవచ్చని జిల్లా ఇంటర్ విద్యాధికారి తెలిపారు. కాగా ఫెయిల్ అయిన విద్యార్థులు రీకౌంటింగ్ రీవాల్యుయేషన్ ఫీజు చెల్లించేవారు సప్లమెంటరీ పరీక్ష ఫీజు కూడా చెల్లించుకోవల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

### మే13 నుండి సప్లమెంటరీ పరీక్షలు

సప్లమెంటరీ పరీక్ష ఫీజును చెల్లించిన విద్యార్థులకు మే 13 నుండి పరీక్షలు నిర్వహించటం జరుగుతుందని ఉదయం మొదటి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం రెండవ సంవత్సరం విద్యార్థులకు సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారని డీఐఈఓ రవికుమార్ తెలిపారు. సప్లిమెంటరీ ప్రాక్టీకల్ పరీక్షలు మే 22 నుండి 26 వరకు నిర్వహిస్తారన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** ఉచిత మెగా హెల్త్ క్యాంపుకు విశేష స్పందన గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న వైద్యశిబిరాలను గ్రామప్రజలు సద్వినియోగం చేసుకున్నారని సర్పంచ్ బాదావత్ మోతిలాల్ అన్నారు. ఆదివారం భీమ్‌గల్ శ్రీ శివసాయి మల్టీ స్పెషాలిటీ పిల్లల హాస్పిటల్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ సాయికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కారేపల్లి గ్రామంలో సర్పంచ్ పాలకవర్గ గ్రామస్తుల కోరిక మేరకు ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించామన్నారు. శివసాయి ఆస్పత్రి ప్రారంభించి ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరో సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా 27వ ఉచిత మెగా హెల్త్ క్యాంప్‌ను కారేపల్లి గ్రామంలో నిర్వహించామన్నారు. హెల్‌త క్యాంపులు పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు అందజేశామన్నారు. కార్యక్రమంలో రాజేష్, గోవింద్‌నాయక్, వాసు, గంగాధర్, రమేష్, సిబ్బంది షాబుద్దీన్, ప్రకాష్, రాజు, అదనన్, రమ్య, నందిని, మౌనిక, పెద్దలు పాల్గొన్నారు.

## కేంద్రాల్లోనే రైతులకు గిట్టుబాటు ధర

### కమ్మర్‌పల్లి ఎఎంసి చైర్మన్ పాలెపు నర్సయ్య

**ప్రజాపక్షం/మోర్తాడ్:** కొనుగోలు కేంద్రాల్లేనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య అన్నారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని వడ్యాట్, మోర్తాడ్, సుంకెట్ గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు ఏర్పాటు చేయగా స్థానిక సర్పంచులు, నాయకులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య ప్రారంభించారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాల్ కు రూ. 2389, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 ల మద్దతు ధర ఇస్తుందన్నారు. రైతులు నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని, తద్వారా ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని సూచించారు.

## రాఘవేంద్ర కరిమల కళాశాల ఇంటర్ ఫలితాల ప్రభంజనం



**ప్రజాపక్షం/జన్నారం :** జన్నారం మండలంలోని రాఘవేంద్ర కరిమల జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులతో ఘనవిజయం సాధించారు. ఆదివారం విడుదలైన ఫలితాల్లో కళాశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపిసి విద్యార్థి బురగడ్డ అఖిల్ గౌడ్ 470 మార్కులకు గాను 457 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి ర్యాంకు కైవసం చేసుకున్నాడు. ద్వితీయ సంవత్సరంలో దాసరి కార్తీక్ 1000 మార్కులకు గాను 987 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో పదవ ర్యాంకు పొందాడు. అలాగే బిపిసి ద్వితీయ సంవత్సరంలో మోవారి ఆకాష్ (981), గుమ్మడి మేఘన (965), రాగుల అక్షయ (947), సాంబారు శివాని (956) మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. మాటూరి వైష్ణవి 944 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది. గత 32 ఏళ్లుగా కార్పొరేట్ తరహాలో నాణ్యమైన బోధన అందించడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ తెలిపారు. భవిష్యత్తులో ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ లక్ష్మణ్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## పిఆర్‌సి ఆలస్యంపై పోరాటం తప్పదు



**ప్రజాపక్షం/జన్నారం :** పిఆర్సి నివేదిక తయారీలో ప్రభుత్వం చేస్తున్న ఆలస్యానికి నిరసనగా పోరాటం తప్పదని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా రాజేష్ నాయక్ హెచ్చరించారు. ఆదివారం జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు, ఉద్యోగుల పెండింగ్ బకాయిలు చెల్లించడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఉపాధ్యాయులు దాచుకున్న జిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ వంటి సొమ్మును కూడా ఇవ్వకపోవడం సరికాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయులకు రావాల్సిన డిఏలు, సమగ్ర కుటుంబ సర్వే పారితోషికాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. వేతనాల చెల్లింపు కోసం ఉన్న కుబేర్ వ్యవస్థను రద్దు చేయాలని, పదవీ విరమణ చేసిన వారికి ఆర్థిక ప్రయోజనాలు తక్షణమే అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## దీక్ష విద్యార్థుల ప్రభంజనం..

### రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన దీక్ష విద్యార్థులు..




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని దీక్ష జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.అని కళాశాల ప్రిన్సిపాల్ చిన్నాడి వెంకట్ రెడ్డి తెలిపారు.కళాశాలను ప్రారంభించినప్పటి నుంచి ప్రతి ఏటా వస్తున్న అద్భుత ఫలితాల పరంపరను కొనసాగిస్తుంది.ఈ క్రమంలోనే ఆదివారం ప్రకటించి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు ఖ్యాతిని తీసుకొచ్చారు.మొదటి సంవత్సరం బైపిసి విభాగంలో,మహిన్ 439,పెలియ మీనాక్షి శేషాద్రి 438,ఠాకూర్ లోకేష్ సింగ్ 435,ఐయేషా సిద్దికా 429,మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో హబ్రఖానం 464,జి.తేజస్వి 463,బి.సాయి కిరణ్ 462,మహీన్ తస్కీన్ 462,ఈ హరిణి 460,మొదటి సంవత్సరం ఎం.ఈ.సి విభగాంలో గాడే శ్రీ నిత్య 988,ఎం.రుచిత 988,మహినూర్ పీర్దోస్ 985,బైపీసీ లో సమీహ సదాఫ్ 982,తోకల దీపిక 977,సీఈసీ లో ఎం రిమ్ జిమ్ 955,ఎం.ఈ.సిలో సమీనా సదాఫ్ 982,తోకల దీపిక 977 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి లో నిలిచారు.ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యజమాన్యం అభినందించారు.కళాశాల డైరెక్టర్ ప్రమోద్ రావు,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్నూరుకావు ముద్దుబిడ్డలకు ఘన సన్మానం..

### ఇన్‌స్పెక్టర్‌గా ఎంపికైనా విగ్నేష్,అసోసియేషన్ కార్యదర్శిగా అరవింద్‌లకు అభినందనలు..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా మున్నూరుకావు కులానికి చెందిన యువకులు జాతీయ,రాష్ట్రస్థాయిల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సమాజానికి గర్వకారణంగా నిలుస్తున్నారని నిర్మల్ మున్నూరుకావు మిత్ర మండలి ప్రతినిధులు కొనియాడారు.ఆదివారం పట్టణంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా,ఇటీవల ఉన్నత పదవులకు ఎంపికైన ఇరువురు మూన్నూరుకావు ముద్దుబిడ్డలను మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.తెలంగాణ రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులైన సాదం అరవింద్,అలాగే స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్‌సి) పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి కేంద్ర ఎక్సైజ్ ,కస్టమ్స్ శాఖలో జీఎస్టీ కస్టమ్స్ ఇన్‌స్పెక్టర్‌గా (లెవల్ 7) ఎంపికైన మూడరావు వాణిశ్రీనివాస్ కుమారుడు మూడరాపు విగ్నేశ్ లను శాలువాలు,పూలమాలలతో సత్కరించారు.ఈ సందర్భంగా మిత్ర మండలి అధ్యక్షుడు అప్పాల మహేష్ మాట్లాడుతూ..స్వశక్తితో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్న మున్నూరుకావు యువత ఎందరికో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ప్రభుత్వ,సామాజిక రంగాల్లో మన వర్గపు యువకులు రాణించడం హర్షణీయమని వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మిత్ర మండలి ప్రధాన కార్యదర్శి గంద్రత్ రమేష్,ఉపాధ్యక్షుడు ఎస్.పోశెట్టి అయ్యన్న గారి శ్రీనివాస్,కోశాధికారి ఆదుముల శ్రీనివాస్,నరేందర్,సంయుక్త కార్యదర్శులు ఒడనము రాజేందర్,కూన చంద్రకాంత్,అప్పాల ప్రభాకర్,కుల బాంధవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సింగరేణి కార్మికుడి బిడ్డ స్టేట్ టాపర్

### బైపిసి ఫలితాల్లో వైష్ణవి అద్భుత ప్రతిభ



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్ :** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీరాంపూర్ ప్రాంతానికి చెందిన సింగరేణి కార్మికుడి కుమార్తె రెంకా వైష్ణవి రాష్ట్రస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఆదివారం విడుదలైన ఫలితాల్లో ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో ఆమె 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ టాపర్‌గా నిలిచింది. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కె 5 గనిలో జనరల్ మజ్దూర్‌గా పనిచేస్తున్న రెంకా చంద్రమౌళి కుమార్తె వైష్ణవి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. పదో తరగతిలో 10/10 జిపిఎ సాధించిన ఆమె, ప్రస్తుతం ఆల్ఫోర్స్ కళాశాలలో చదువుతూ ఈ ఘనత సాధించింది. భవిష్యత్తులో నీట్‌లో మంచి ర్యాంకు సాధించి వైద్యురాలిగా స్థిరపడటమే తన లక్ష్యమని వైష్ణవి తెలిపింది. తమ కూతురు సాధించిన విజయంపై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. వైష్ణవిని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు పాల్గొన్నారు.

## గాలి వేగానికి ఇల్లు ధ్వంసం

### బాధిత కుటుంబానికి సర్పంచ్ భరోసా



**ప్రజాపక్షం/కాసిపేట :** కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీ 12వ వార్డులో ఆదివారం తెల్లవారుజామున గాలి వేగానికి ఇల్లు కూలి ఒక కుటుంబం రోడ్డున పడింది. సుమారు నాలుగు గంటల సమయంలో ఎస్‌కె ఫాతిమా నివాస గృహం ఒక్కసారిగా కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న సర్పంచ్ రామ్‌దాస్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా తాత్కాలిక నివాసం కోసం రేకుల షెడ్ ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ ఘటనలో బాధితురాలు ఫాతిమాతో పాటు కుమారుడు ఫరీద్, కుమార్తె పర్వీన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై ఆదివారం అతిగా తాగడంతో ఎల్లప్ప అను వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.ఆయన తెలిసిన వివరాల ప్రకారం నరసాపూర్ మండలలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఎల్లప్ప భార్య పిల్లలతో గత కొద్ది నెలలుగా మండల కేంద్రంలో భిక్షాటన చేస్తూ స్థిరపడగా ఇతని భార్య వేరొకరితో అవివాహ సంబంధం ఏర్పరచుకుని వెళ్లిపోవడంతో ఇద్దరు పిల్లలతో భిక్షాటన చేస్తూ మద్యానికి బాసిన అయ్యాడు ఆదివారం వెళ్లి అతిగా మద్యం సేవించి మరణించినట్లు పేర్కొన్నారు.మృతదేహాన్ని నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచనామా నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**ప్రజాపక్షం/మాక్లూర్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో చిక్లీ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ భూమన్న, ఉపసర్పంచ్ సతీష్ ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు కల్లాల వద్దకే తమ ధాన్యాన్ని ఎండబోయాలని సూచించారు. ఫిరోజ్‌ఖాన్, రైతులు లడ్డు, రాజేశ్వర్, శివుడు, నరేష్, పల్లెన్న, భోజన్న పాల్గొన్నారు.



# దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం..

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు.ఉన్నత మార్కులతో కళాశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేసిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ పి.సుదర్శన్ ఒక ప్రకటనలో ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ..జనరల్,ఒకేషనల్ విభాగాల్లో కళాశాల విద్యార్థులు అద్భుతమైన ఉత్తీర్ణత శాతాన్ని నమోదు చేశారని హర్షం వ్యక్తం చేశారు.ద్వితీయ సంవత్సరంలో 121 మంది విద్యార్థులకు గాను 113 మంది ఉత్తీర్ణత సాధించి 93 శాతం ఫలితాలు రాబట్టారని,అలాగే ప్రథమ సంవత్సరంలో 154 మందికి గాను 121 మంది ఉత్తీర్ణులై 79 శాతం ఉత్తీర్ణత సాధించారని వివరించారు.గతేడాదిలో పోలిస్తే ఈ సంవత్సరం కళాశాల మరింత మెరుగైన ఫలితాలు సాధించడం విశేషం.

### 90 రోజుల యాక్షన్ ప్లాన్‌తో అద్భుత విజాయాలు..

ఈ విజయాల వెనుక అధ్యాపకుల కృషి అనన్యసామాన్యమని ప్రిన్సిపాల్ కొనియాడారు.రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య రూపొందించిన 90 రోజుల యాక్షన్ ప్లాన్' ఈ అద్భుత ఫలితాలకు తూదా తప్పకుండా అమలు చేసి,విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేయడంలో అహర్నిశలు శ్రమించిన అధ్యాపక బృందానికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రతిభ చాటిన ఆణిముత్యాలు..

కళాశాల పరంగా వివిధ విభాగాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి.ప్రథమ సంవత్సరం :ఎంపిసీ విభాగంలో జె.బాదల్(415),ఎస్.స్ఫూర్తి(407), మార్కులు సాధించగా,బైపిసీ లో జోహా(415),జె.శ్రీనివాస్(398),సిఈసి లో ఎం.విగ్నేష్(371),బి.వినయ్(338),ఆర్ట్స్ అండ్ విభాగంలో జె.రమ్యశ్రీ(464),జి.స్పందన(464) మార్కులతో సత్తాచాటారు.ద్వితీయ సంవత్సరం లో ఎం.పి.సి లో బి.నవీన్(917),బైపీసీ లో పి.జ్ఞానేశ్వరి(859)సి.ఈ.సి లో బి.విష్ణువర్ధన్(739) ఎ అండ్ టీ విభాగంలో డి.వంశీ(904) మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు.,తల్లిదండ్రులు,స్థానికులు అభినందనలు తెలుపుతూ వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు.



### నూతన ప్రవేశాలు ప్రారంభం

202627 విద్యా సంవత్సరానికి గాను ప్రథమ సంవత్సరం ప్రవేశాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ తెలిపారు.విద్య,అనుభవజ్ఞులైన అధ్యాపకులు ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరి విద్యార్థులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# దిలావర్‌పూర్ కస్తూర్బా విద్యార్థినుల అద్భుత విజయ..

### ఇంటర్ ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణతతో సరికొత్త రికార్డు

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచి తమ సత్తా చాటారు.ముఖ్యంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి కళాశాల ప్రత్యేక అధికారి అపర్ణ వెల్లడిస్తూ విద్యార్థినుల కృషిని ప్రత్యేకంగా కొనియాడారు.ద్వితీయ సంవత్సరంలో మొత్తం 58 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా,అందరూ ఉత్తీర్ణత సాధించడం విశేషం.ఎంపీసీ విభాగంలో పి.శైలజ 943 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా,డి.సుస్మిత 940 మార్కులతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.అదేవిధంగా బైపీసీ విభాగంలో బి.అర్చన 981 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా,ఎస్.కీర్తన 971 మార్కులతో రెండో స్థానాన్ని దక్కించుకున్నారు.ప్రథమ సంవత్సరం ఫలితాల్లోనూ విద్యార్థినులు తమ ప్రభంజనాన్ని కొనసాగించారు.మొత్తం 100 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా 97 మంది ఉత్తీర్ణత సాధించి 97 శాతం ఫలితాలను నమోదు చేశారు.ఎంపీసీ విభాగంలో జె.పూజ 470 మార్కులకు గాను 450 మార్కులు సాధించి టాపర్‌గా నిలవగా,ఎం.వందన 449 మార్కులతో తర్వాతి స్థానంలో నిలిచారు.బైపీసీ విభాగంలో టి.నైసి 430 మార్కులతో ప్రథమ స్థానాన్ని ,ఎం.అక్షయ 426 మార్కులతో ద్వితీయ స్థానాన్ని దక్కించుకున్నారు.ఎంపీసీ విభాగంలో ఏకంగా 98 శాతం మంది విద్యార్థినులు ఉత్తీర్ణత సాధించడం కళాశాల యొక్క విద్యా ప్రమాణాలకు అద్దం పడుతోంది.ఈ అద్భుత విజయాల పట్ల ఎస్.ఓ అపర్ణ హర్షం వ్యక్తం చేస్తూ,విద్యార్థినుల పట్టుదల,అధ్యాపక బృందం అందించిన నాణ్యమైన శిక్షణ వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు .ప్రతికూల పరిస్థితుల్లో కూడా విద్యార్థినులు ఇంతటి గొప్ప మార్కులు సాధించడం అభినందనీయమని కొనియాడారు.భవిష్యత్తులో ఆమె ఆకాంక్షించారు.కళాశాల సాధించిన తల్లిదండ్రులు,స్థానికులు విద్యాశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.




# ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ప్రభంజనం..

### ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకులతో నిర్మల్ విద్యార్థినుల రికార్డు

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల (టి.జి.ఐపిఈ)2026 ఫలితాలలో నిర్మల్‌లోని ఆల్ఫోర్స్ గర్ల్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థినులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించి సరికొత్త చరిత్ర సృష్టించారు.వివిధ విభాగాల్లో స్టేట్ ఫస్ట్ మార్కులతో పాటు అత్యధిక సంఖ్యలో విద్యార్థినులు అగ్రశ్రేణి మార్కులు సాధించి కళాశాల కీర్తిని చాటారు.

### రాష్ట్రస్థాయిలో మెరిసిన అణిముత్యాలు..

మొదటి సంవత్సరం ఎం.పి.సీ జి.అక్షర,డి.వినీషా 470 మార్కులకు గాను 469 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు.అలాగే ఎం.చైతన్య,ఆఫ్షాన్ మహ్విన్ 468 మార్కులతో ప్రతిభ చాటారు.మొదటి సంవత్సరం బైపీసీ ఖాన్సా అలియా,ఎస్. జాగృతి, ఏ.హర్షిత 440 మార్కులకు గాను 439 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ ర్యాంకులను కైవలసం చేసుకున్నారు.మీరాబ్ ఇఫ్తెక్వార్, హాజేరా కునైన్ 438 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరించారు.ద్వితీయ సంవత్సరం బైపీసీ నబేలా తహ్రీమ్,కె.హారిక 1000 మార్కులకు గాను 995 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచారు. వీరితో పాటు అనేక మంది విద్యార్థినులు 990 పైచిలుకు మార్కులతో సత్తా చాటారు.ద్వితీయ సంవత్సరం ఎంపీసీః ఎస్.శివాని,కె.త్రిపుర 1000 మార్కులకు గాను 994 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయి అగ్ర మార్కుల జాబితాలో నిలిచారు.ఈ విభాగంలో కూడా మెజారిటీ విద్యార్థినులు 990 కంటే ఎక్కువ మార్కులు సాధించడం విశేషం..

### యాజమాన్యం హర్షం..

ఈ అద్భుత విజయానికి కారణమైన విద్యార్థినులను,వారికి మార్గదార్శనం చేసిన ఉపాధ్యాయ బృందాన్ని,సహకరించిన తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం హృదయపూర్వకంగా అభినందించింది.కళాశాల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,ప్రణాళికాబద్ధమైన బోధన,విద్యార్థినుల కఠోర శ్రమ వల్లే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు.రాష్ట్ర స్థాయిలో ఇన్ని ర్యాంకులు సాధించి నిర్మల్ జిల్లా పేరును నిలబెట్టిన విద్యార్థినుల ఉజ్వల భవిష్యత్తును ఆయన ఆకాంక్షించారు.

## వడ్డేపల్లిలో వైభవంగా ఆత్మలింగేశ్వర ఆలయ వార్షికోత్సవం

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ఎడపల్లి మండలం వడ్డేపల్లి గ్రామ శివారులో వెలిసిన శ్రీ హనుమాన్ సహిత ఆత్మలింగేశ్వర ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు భక్తులు భారీగా తరలివచ్చారు. మల్లారం లింగేశ్వర గుట్ట ఆశ్రమ పీఠాధిపతి పిట్ల కృష్ణ మహారాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి భక్తులకు ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఉదయం నుంచే 51జంటలతో సామూహిక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం లక్ష పుష్పార్చన, ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మారుమోగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థుల హవా

**ప్రజాపక్షం/ఎడపల్లిః** ఆదివారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలో తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాలల విద్యార్థులు తమ సత్తాను చాటారు. తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీలో 86శాతం ఉత్తీర్ణత సాధించగా, ఎంపీసీలో 88శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో 97శాతం, బైపీసీలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే ఉత్తమ స్థానంలో నిలిచారు. అలాగే ఈ మేరకు ఎడపల్లి మండలంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 85మంది విద్యార్థినులు పరీక్షలు వ్రాయగా 74మంది విద్యార్థీనులు ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 63మంది విద్యార్థినులు పరీక్షలు రాయగా 62మంది విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో టిఎస్ఆర్జెసీ కి చెందిన విద్యార్తినీలు ఎంపీసీలో శ్రీజ, దీపిక, చందన, శ్రీనిధి లు 466మార్కులు సాధించి కళాశాలలో మొదటి స్థానంలో నిలవగా, మన స్నిత, శివానిలు 464మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచారు. అలాగే బైపీసీలో గంగు 436మార్కులు, ప్రణవి 434మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో అమృత 992మార్కులు, భవాని 991మార్కులు సాధించగా బైపీసీలో వర్ష 989మార్కులు, భార్గవి 987మార్కులు సాధించి మొదటి, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ గంగ శంకర్ కళాశాల టాపర్‌లను ప్రశంసించార. అధిక ఉత్తీర్ణత సాధించి మంచి ఫలితాలను అందించిన విద్యార్థినులను, అలాగే లెక్చరర్‌లను అభినందించారు.

## రన్ ఫర్ కాస్ట్ ఫ్రీ ఇండియాలో పాల్గొనండి

### డిసిటిఓ జెల్ల సుధాకర్ పిలుపు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఏప్రిల్ 14న ఉదయం 6.30 గంటలకు మెదక్ పట్టణంలో జరిగే రన్ ఫర్ కాస్ట్ ఫ్రీ ఇండియా లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని డిసిపిఓ జెల్ల సుధాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు నిజాంపేట మండల కేంద్రంలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు రన్ ఫర్ ఫ్రీ ఇండియా పోస్టర్స్ విడుదల చేశారు. ఏప్రిల్ 14న ఉదయం 6.30 గంటలకు మెదక్ పట్టణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం నుండి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తా వరకు రన్ ఫర్ కాస్ట్ ఫ్రీ ఇండియా ర్యాలీని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. కొమ్మట బాబు, ఉషన్న, గళ్ళ మురళి, బొమ్మల మైసయ్య, టంకరి లక్ష్మణ్, బ్యాగరి చంద్రం పాల్గొన్నారు.

# ఇంటర్ 66.19 ఉత్తీర్ణత.. బాలికలదే పైచేయి



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** 202526 విద్యా సంవత్సరానికి గాను జిల్లాలో ఫిబ్రవరి, మార్చి లో నిర్వహించిన వార్షిక పరీక్షలలో జనరల్ విభాగంలో రెండవ సంవత్సరం విద్యార్థులు 66.19 శాతం ఉత్తీర్ణత సాధించారని మొదటి సంవత్సరం విద్యార్థులు 56.64 శాతం ఉత్తీర్ణత సాధించారని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ వెల్లడించారు. ఒకేషనల్ విభాగంల రెండవ సంవత్సరంలో 67.68 శాతం, మొదటి సంవత్సరంలో 49.65 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి నెలలో నిర్వహించిన ఇంటర్ వార్షిక పరీక్షలలో రెండవ సంవత్సరం జనరల్ విద్యార్థులు మొత్తం 13876 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 9187 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. వీరిలో బాలికలు 7606 మంది పరీక్షలకు హాజరు కాగా 5823 మంది బాలికలు ఉత్తీర్ణత కాగా 76.56 శాతంతో బాలురపై చేయి సాధించారు. రెండవ సంవత్సరం బాలురు 6273 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 3364 మంది విద్యార్థులు పాసై 53.63 శాతం సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం జనరల్ విభాగంలో మొత్తం విద్యార్థులు 15547 మంది పరీక్షలకు హాజరు కాగా 8806 మంది విద్యార్థులు పాస్ కాగా 56.64 శాతం సాధించగా వీరిలో బాలికలు 8711 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 5868 మంది బాలికలు ఉత్తీర్ణులై 67.36 శాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే మొదటి సంవత్సరం జనరల్ బాలురు 6836 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 2938 మంది ఉత్తీర్ణులై 42.98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఒకేషనల్ విభాగం జిల్లాలో ఒకేషనల్ విభాగంలో మొత్తం రెండవ సంవత్సరం విద్యార్థులు 2345 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 1587 మంది విద్యార్థులు పాసై 67.68శాతం ఉత్తీర్ణత సాధించగా వీరిలో బాలికలు 1002 పరీక్షలకు హాజరు కాగా 843 మంది బాలికలు పాసై 84.13 శాతం సాధించారు. అలాగే బాలుర 1343 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 744 మంది ఉత్తీర్ణులై 55.40 శాతం సాధించారు. ఒకేషనల్ మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 2562 మంది పరీక్షలకు హాజరు కాగా వీరిలో 1272 మంది విద్యార్థులు పాసై 49.69 శాతం సాధించారు. వీరిలో బాలికలు 1096 మంది పరీక్షలకు హాజరు కాగా 789 మంది పాసై 71.99 శాతం సాధించారు. అలాగే బాలురు 1466 మంది పరీక్షలకు హాజరు కాగా 4183 మంది బాలురు పాసై 32.95 శాతం సాధించారు.2024 25 సంవత్సరంలో రెండవ సంవత్సరంలో 58.21 శాతం ఉత్తీర్ణత సాధించగా 202526 విద్యా సంవత్సరంలో 66.19 శాతంగా ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 202425 విద్యాసంవత్సరంలో 53.37 శాతంగా ఉంటే 202526 విద్యా సంవత్సరంలో 56.64 గా ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.